విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 24 సెప్టెంబరు 2025 8 పేజీలు

నెరవేరబోతున్న దశాబ్దాల కల!

- కొవ్వూరు-భద్రాచలం రైల్వే లైనుకు సిద్ధమైన డి పి ఆర్
- ఏజెన్సీకి మరో మణిహారం
- విశాఖపట్నం -హైదరాబాద్‌కు మరింత తగ్గనున్న దూరం

విశాలాంధ్ర - కొవ్వూరు : దాదాపు ఆరు దశాబ్దాలుగా రైల్వే ప్రయాణికుల కల నిజం కాబోతుంది. కొవ్వూరు-భద్రాచలం రైల్వే లైనుకు కేంద్ర రైల్వే శాఖ సానుకూలంగా స్పందించి డీపీఆర్‌ను సిద్ధం చేసింది. దీంతో ఈ లైన్ నిర్మాణం పూర్తయితే ఏజెన్సీ వాసుల కలపండినట్లే.. విశాఖపట్నం -హైదరాబాదుకు సోమవారం 100 కిలోమీటర్ల దూరం తగ్గినట్లే.. వివరాల్లోకి వెళితే... కేంద్ర రైల్వే శాఖ ప్రతి ఏడాది ప్రవేశపెట్టే బడ్జెట్ కోసం గత ఆరు దశాబ్దాలుగా ప్రజలందరూ ఎదురు చూడటం.. అనంతరం వారికి తీవ్ర నిరాశే మిగలడం షరా మామూలయ్యింది. ఈసారి కేంద్ర, రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడటం దరిమెల ఈ లైనుకు డిపిఆర్ సిద్ధమవడం ఈసారి విశేషంగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి గూడ్స్ రాకపోకలు సుమారు 100 కిలోమీటర్ల మేర తగ్గనుంది. 2014 -19 మధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి వాటాను భరించడానికి సిద్ధమయ్యాయి. ప్రాజెక్టు పూర్తయినందుకు వీలుగా కేంద్ర ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ లోగా భద్రాచలం కొత్తగూడెం మధ్య రైల్వే లైన్ నిర్మాణానికి తెలంగాణ చొరవ చూపించంది. సత్తుపల్లి ప్రాంతంలో బొగ్గు గనులు వెలుగులోకి రావడంతో ఈ ప్రాంతంలో రైల్వే లైను అనివార్యమైంది. ఈ లైన్ నిర్మాణానికి సింగరేణి యాజమాన్యం రూ.700 కోట్లు తన వాటాగా భరించేందుకు ముందుకు వచ్చింది. దీనికి సమాంతరంగా ▶మిగతా 2లో..

తల్లి ఆరోగ్యం... కుటుంబానికి ఆనందం

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంతో పాటు సమాజం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుందని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. ఏలూరు మండలం జాలిపూడి ఎంపీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, పీహెచ్‌సీని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉదయం 11:00 వరకు ఎంతమంది మహిళలు వైద్యపరీక్షలు, వైద్య సేవలు చేశారని అడగగా ▶మిగతా 2లో..

వైద్యులపై దాడి చేస్తే చర్యలు

ఆర్డీవో మాధవి హెచ్చరిక

విశాలాంధ్ర - కాట్రేనికోన : కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో కె. మాధవి హెచ్చరించారు. స్థానిక మండల పరిధిలోని టీ కొత్తపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్దకు కొంత మంది ఆకతాయిలు త్రాగి వచ్చి

వైద్యులపై గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వైద్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం ఆర్డీవో విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె జరిగిన సంఘటనలపై వైద్యులతో ఆరాతీశారు. గత నెలలో సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించి దౌర్జన్యాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ▶మిగతా 2లో..

ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య దూరం

భీమవరం అంబేద్కర్ చౌక్ నుండి దగ్గులూరు మెడికల్ కాలేజీ ప్రజా సంఘాల బైక్ ర్యాలీ

విశాలాంధ్ర -భీమవరం: పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేలా, వైద్య రంగాన్ని మరింత ఖరీదుగా మార్చేలా మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో ప్రయివేటుకు అప్పగించేలా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళ వారం భీమవరం అంబేద్కర్ చౌక్ నుండి పాలకొల్లు మండలం దగ్గులూరు మెడికల్ కాలేజీ

వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి. గోపాలన్, ఎంసీపీఐయు నాయకులు కె.మహంకాళి మాట్లాడుతూ వైద్య విద్య ప్రభుత్వ రంగంలోనే ఉంటే ప్రజానీకానికి, రాష్ట్రాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. వైద్యరంగం ప్రభుత్వ రంగంలో ఉన్న అనేక దేశాల్లో వైద్య ▶మిగతా 2లో..

విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభానికి ముమ్మర చర్యలు

- రూ.4 కోట్లతో అమర్చుతున్న 50ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్
- ఉపకేంద్రం పనులపై విశాలాంధ్రలో కథనం
- అధికారుల స్పందన

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం ధర్మాజీగూడెంలో రూ 30 కోట్లతో నిర్మిస్తున్న132/33 కేవీ ఉపకేంద్రం ప్రారంభానికి అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఉపకేంద్రం ప్రారంభానికి ఎదురవుతున్న ఇబ్బందులను వెలుగులోకి తెస్తూ దీని ప్రారంభం ఎప్పటికో అంటూ ఈనెల 14న విశాలాంధ్ర ప్రచురించిన కథనం అనంతరం పనులు వేగంగా జరుగుతున్నాయి. ఉప కేంద్రంలో పవర్ సప్లై కోసం రూ.4కోట్ల విలువగల 50 ఎం.వి.ఎ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్ ఫార్మర్ను ఢిల్లీ నుంచి రప్పించారు. నూతనంగా నిర్మించే ఉపకేంద్రానికి ఈ పవర్ ట్రాన్సార్మర్ కీలకమైంది. దీనివల్ల విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు ఉపయోగపడు తుంది. ఉపకేంద్రంలో దీన్ని అమర్చడం వల్ల ధర్మాజీగూడెంతో పాటు లింగపాలెం, రంగాపురం, నరసన్నపాలెం, అయ్యప రాజుగూడెం, ఆసన్నగూడెం ఉపకేంద్రా లకు పెదవేగి, జానంపేట ఉప కేంద్రా లకు అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా చేసేందుకు ఉపయోగపడు తుంది. ధర్మాజీగూడెం పరిధిలోనే దాదాపు 20 వేల విద్యుత్తు సర్వీసులకు, ఇతర ఉపకేంద్రాలలోనే మరో 30 వేల విద్యుత్ సర్వీసులకు విద్యుత్తు సరఫరా చేయవచ్చని అధికారులు తెలిపారు. 132/33 ఉపకేంద్రానికి ఇది కీలకమైనదిగా అధికారులు వెల్లడించారు. మరో 50 ఎం.వి.ఎ ట్రాన్స్ ఫార్మర్ ▶మిగతా 2లో..

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐవైఎఫ్ ఏలూరుజిల్లా కో కన్వీనర్ రాజు

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్ర స్థాయికి చేరిందని, తక్షణమే పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం ఏఐవైఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక ఏలూరు జిల్లా ▶మిగతా 2లో..

ఆరోగ్యమే మహాభాగ్యం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సరిపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో స్వస్థ నారి శశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పల్లికొండ కిరణ్మయి, ఆధ్వ ర్యంలో మంగళ వారం నిర్వహించారు.

మహిళలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన, చికిత్స ,పరీక్షలు, ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం హెచ్ డబ్ల్యు సి ద్వారా అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రసూతి సంరక్షణ, తల్లి బిడ్డ సంరక్షణ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, రక్తహీనత స్క్రీనింగ్, రుతు పరిశుభ్రత పిఎంఎస్ఎంవై వందనా కార్డు, పోషణ అభియాన్, రక్తదానము , క్షయవ్యాధి స్క్రీనింగ్, ఆయుష్ సేవలు, అధిక రక్తపోటు, మధు మేహం, నోటి క్యాన్సర్, వ్యాధులపై ఈ శిబిరాలలో అవగాహన ప్రజలకు కల్పించారు. ఈ శిబిరములో 228 మందిని పరీక్షలుచేసి మందులు ఇచ్చి అవసరమైన వారిని పై ఆసుపత్రికి ఆసుపత్రికి పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరిపల్లి గ్రామ సర్పంచ్ చనుమూరి లక్ష్మి భవాని, ఉప సర్పంచ్ క్రొవ్విడి కృష్ణ సాయి, జనసేన నాయకులు అడప నారాయణ,నిరజోగి పెద్ది రాజు గ్రామపంచాయతీ కార్యదర్శి దైవాల రామాంజనేయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు, బాలమురళీకృష్ణ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గొరగనమూడిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం గొరగనమూడి గ్రామపంచాయతీ వద్ద స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల వెంకట శివరామరాజు(శివాజీ రాజు) మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని,

ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముగిస్తుందని తెలిపారు. వైద్య శిబిరంలో 14 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జె. లీలా లక్ష్మి,డాక్టర్ హషిత, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు, గ్రామ సెక్రెటరీ సరళ, హెల్త్ సూపర్వైజర్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ పాపలకృష్ణ, ఏఎన్ఎం వేద కుమారి, ఎం.ఎల్. హెచ్. పి. లు, ఇతర వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిష్కరించాలి (1వ పేజీ తరువాయి)

కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తొర్లపాటి రాజు మాట్లాడుతూ చదువుకున్న లక్షలాదిమంది యువతకు తగిన ఉద్యోగాలు లభించక నిరాశ, నిరుత్సాహం పెరిగిం దని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ వాటి అమలు విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం చర్చించాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్, లెక్చరర్, టీచింగ్, నాన్ టీచింగ్, లైబ్రరీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, వలంటీర్లను కొనసాగించి వలంటీర్లలో విద్యార్హత ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీకి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. .ఏలూరు జిల్లాలో గతంలో రెండు జూట్ మిల్లుల్లో వేలాదిమందికి ఉపాధి ఉండేదని, నేడు ఆ రెండు జూట్ మిల్లులను మూసివేసి ఉపాధి లేకుండా చేశారని మండిపడ్డారు. తక్షణమే మూసివేసిన జూట్ మిల్లులను తెరిచి ప్రభుత్వమే ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు శ్రీనివాస్, నాయకులు వంశీ, చందు, శివ, సింధు, సునీల్, అనిల్, కృష్ణ క్రాంతి కుమార్, నాని పాల్గొన్నారు.

విద్య దూరం (1వ పేజీ తరువాయి)

సదుపాయాలు ప్రజలకు ఎలా అందించబడు తున్నాయో, కార్పొరేట్ల పరమైతే ప్రజలకు ఎలా ఖరీదుగా మారుతుందో కరోనా సమయంలో మనందరికీ తెలిసిందన్నారు. అదే ప్రయివేటుకు అప్పగిస్తే వైద్యం ఖరీదుగా మారి, వైద్య విద్య వ్యాపారంగా మారుతుందన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పిపిపీ పద్ధతి నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు 590జీవో జారీ చేసి మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారని, పేద విద్యార్థి తన లక్ష్యాన్ని ఎలా చేరుకుంటారని నాయకులు ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు, బ్లాక్ డివిజన్ కార్యదర్శి దండు శ్రీనివాసరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ రావు, సిపిఎం నాయకులు జుత్తుగ నరసింహమూర్తి , రాష్ట్ర అధ్యక్షులు గంటా సుందర్ కుమార్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి ఈద శేఖర్ బాబు, మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గాతల జేమ్స్, ఏపీ సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్ర వీరన్న తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మత్తె రాజ్ కుమార్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అధ్యక్షుడు సూదదాసు గంగయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, ఐలు జిల్లా నాయకులు రామాని కాస్ట్రో, రిటైర్డ్ మెడికల్ అండ్ హెల్త్ అధికారి బిఎన్ఎస్ ప్రసాద్, రిటైర్డ్ ఎమ్మార్వో బి.ప్రసాద్, ఏపీ బహుజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీసీఎల్ జిల్లా అధ్యక్షులు కాకర రాజ్ కుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు, పట్టణ పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం వైకుంఠరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి కళాకారులు చాన్‌బాషా, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య ప్రసాద్, షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి ఆనందం

(1వ పేజీ తరువాయి)

70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారులు జిల్లా కలెక్టరుకు తెలిపారు. ప్రజలతో జిల్లా కలెక్టరు మమేకమై వైద్యసేవలు, పరీక్షలు బాగా చేశారా, మందులు, ఆరోగ్య సలహాలు ఇచ్చారా అని అడగగా బాగానే చూశారని చెప్పడంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామంలో గ్రౌండ వాటరు బాగోలేదని చెప్పడంతో జిల్లా కలెక్టరు వెను వెంటనే స్పందించి ఆర్‌డబ్ల్యుయస్ అధికారు లతో చరవాణి ద్వారా మాట్లాడారు. గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడి నీటి పరీక్షలు జరిపి రక్షిత మంచి నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యు యస్ అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించ డంతో మహిళలు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు, కిశోర బాలికలకు స్క్రీనింగు, రక్తపోటు, మధుమేహం, క్యాన్సరు వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం, నోటి క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షల నిర్వహణ, రిఫరల్ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జి.విజయకుమార్, వైద్యాధికారులు డా.ఆర్. ఫణీంద్ర కుమార్, డా.సి.హెచ్. పూర్ణ శ్రీనివాసు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

చర్యలు (1వ పేజీ తరువాయి)

సీసీ కెమెరా ఫుటేజ్‌లను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి అనుసంధానంచేస్తూ పర్యవేక్షించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ ఎంబివి రవీంద్ర బాబుకు సీసీ కెమెరాల పుటేజిలను పరిశీలనకై తమ కార్యాలయానికి సీసీ కెమెరాలు అనుసంధానం చేయాలని ఆమె ఆదేశించారు. రాత్రి వేళల్లో గైనిక్ మహిళా డాక్టర్లు డ్యూటీలు నిర్వహిస్తున్నారని ఆకతాయిల అల్లర్లతో వైద్యులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారి డాక్టర్ కార్తీక్, ఆసుపత్రి వైద్యులు, తహసీల్దార్ సిహెచ్ విజయశ్రీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల

(1వ పేజీ తరువాయి)

దక్షిణ మధ్య రైల్వే మరో రూ. 85 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమైంది. దీంతో అనుకున్నది అయినట్లుగా సత్తుపల్లి వరకు రైల్వే రాకపోకలు ప్రారంభమయ్యాయి. దీంతో ముందస్తుగా ప్రతిపాదించిన భద్రాచలం కొవ్వూరు లైన్ నిర్మాణం పూర్తయ్యింది. మిగతా రైల్వే లైను నిర్మాణ ఎప్పుడు అనేది తేడాల్సి ఉండగా రాష్ట్రం పదేపదే డిమాండ్ చేస్తూ వచ్చింది.

జగన్ ప్రభుత్వ హయాంలో వైసీపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా రైల్వే లైన్ల విస్తరణకు అనుకూలంగా కేంద్రం స్పందిస్తోంది. దీనిలోభాగంగా డిపిఆర్ ను సిద్ధం చేస్తున్నారు.

ముమ్మర చర్యలు

(1వ పేజీ తరువాయి)

అమర్చేందుకు ప్రపోజల్స్ పంపినట్లు అధికారులు తెలిపారు. ఇది మంజూరై ఒక్కో కేంద్రంలో అమర్చితే ఈ ప్రాంతంలో విద్యుత్తు సరఫరాకు ఏమాత్రం ఇబ్బందులు ఉండవనేది అధికారుల అంచనా. త్వరలో నూతన ఉప కేంద్రాన్ని ప్రారంభించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో నిమగ్న మయ్యారు. విద్యుత్తు లైను లాగేందుకు కొందరు రైతులు నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించేందుకు రైతులతో చర్చలు జరుపుతున్నారు. ఇవి సానుకూలంగా ఉన్నాయని రైతులు అంటున్నారు. ఉపకేంద్రం ప్రారంభిస్తే ఎన్నో ఏళ్ల నుంచి ఇబ్బం దులు పడుతున్న మెట్టప్రాంతపు రైతులకు, ప్రజలకు సమస్యలు ఎదురవ్వవనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు .ట్రాన్స్కో, ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ సంస్థల వారు సంయుక్తంగా ఉపకేంద్ర ప్రారంభానికి సంయు క్తంగా కృషి చేయటాన్ని విద్యుత్ వినియోగదారులు అభినందిస్తున్నారు.

డంపింగ్ యార్డుకు చెత్త తరలించేందుకు చర్యలు

విశాలాంధ్ర-లింగపాలెం: మేజర్ పంచాయతీ ధర్మాజీగూడెంలో చెత్తను డంపింగ్ యార్డులోనే వెయ్యాలని కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశించారు. లింగపాలెం మండలానికి వచ్చిన కలెక్టర్కు ధర్మాజీగూడెం పంచాయతీలో

చెత్తను చెరువులో వేస్తున్నారని పలువురు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ చెరువులో చెత్తను వేయవద్దని డంపింగ్ యార్డులోనే వెయ్యాలని డిపిఓ అనురాధకు, మండల స్థాయి అధికారులకు కలెక్టర్ ఆదేశిం చారు. కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలతో పంచాయతీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామానికి డంపింగ్ యార్డ్ దూరంగా ఉండటం సరైన దారి లేకపోవడంతో చెత్తను తీసుకెళ్ళేందుకు వీలులేని పరిస్థితులు ఉన్నాయి. కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీకి ట్రాక్టర్లు కొనుగోలు చేసి చెత్తను డంపింగ్ యార్డుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టారు. పంచాయతీకొచ్చే ఇంటి, నీటి పన్నులు,ఇతర ఆదాయం ద్వారా ట్రాక్టర్ కొనుగోలు చేయాలని స్థానిక అధికారులు ప్రతిపాదనలు చేశారు. దీని అనుమతుల కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదన పంపుతున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో సుందరి తెలిపారు. ఈ పంచాయతీలో మరికొందరు పారిశుధ్య కార్మికులను నియ మించుకోవాలని పంచాయతీ కార్యదర్శికి డిప్యూటీ ఎంపీడీవో సూచించారు.చెరువులో చెత్త వేయటం వల్ల చెరువు మనుగడకు ప్రమాదం ఉందని అధికారులు గుర్తించారు.

నేడు నూజివీడులో చెట్లు వేలం

విశాలాంధ్ర-ఏలూరు: నూజివీడులోని కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు గుర్తించిన స్థలంలో రూ.25 లక్షలకు పైగా విలువైన వృక్షాలకు ఈనెల 24వ తేదీ ఉదయం 10.30ని.ల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బహిరంగ వేలం నిర్వహించ నున్నట్టు నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ఒక ప్రకటనలో తెలిపారు. సదరు స్థలంలో 52 టేకు వృక్షాలు,82 కొబ్బరి చెట్లు,5 వేప చెట్లు ఉన్నాయని, ఆసక్తి గల వ్యక్తులు వేలంలో పాల్గొనవచ్చున్నారు.వేలంనకు సంబంధించిన వివరాలు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించామని, కార్యాలయంలో అడిగి తెలుసుకోవచ్చని సబ్ కలెక్టర్ తెలియజేసారు.

ఉత్సవ సేవ కమిటీ సభ్యునిగా దావు నాగరాజు

విశాలాంధ్ర -ముదినేపల్లి : విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గ ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవ సేవా కమిటీ సభ్యులుగా దావు నాగరాజు నియమితు లయ్యారు. ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామానికి చెందిన నాగరాజు కైకలూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా పని చేస్తున్నారు. రెండవసారి ఉత్సవ కమిటీ సభ్యునిగా నియమితు లైన నాగరాజును ఎన్డీఏ నాయకులు అభినందించారు.

విద్యార్థులకు యుబీఐలో శిక్షణ

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థి దశ నుంచే ఆర్థిక రంగంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, నిజ జీవితంలో ఇంటర్న్‌షిప్ ఎంతగానో ఉపయోగపడు తుందని గొల్లవానితిప్ప యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె. దివ్య అన్నారు.

పీఎంశ్రీ సమగ్ర శిక్ష ఆధ్వ ర్యంలో గుట్లపాడు జడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు యూనియన్ బ్యాంక్ లో ఇంటర్న్ షిప్ శిక్షణకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బి.ఎఫ్.ఎస్.ఐ ట్రేడ్ ఇంటర్న్ షిప్ కు రావడం గొప్ప విషయం అన్నారు. హైస్కూల్ హెచ్ఎం ఆర్.సత్యవాణి మాట్లాడుతూ పది రోజుల పాటు ఇంటర్న్ షిప్‌లో విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ కె.కుమార్, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ప్రత్యేక వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: మహిళలు ప్రత్యేక వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకట చలపతి రావు తెలిపారు. రాజు పోతే పల్లి సబ్ హెల్త్ సెంటర్ పరిధిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారిణి జె. కల్పనా రాణి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ఆరోగ్య కరమైన మహిళలతోనే బలమైన కుటుంబ వ్యవస్థ ఏర్పడుతుంద న్నారు. మహిళలు పౌష్టికాహారం తీసుకుంటూ కుటుంబ సంక్షేమంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలు వైద్య పరీక్షలు చేయించు కోవాలని తెలిపారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్య వంతమైన సంతానం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు దావులూరి సూర్యనారాయణ, ముసునూరి బాల స్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్ విజయ రామరాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అసెంబ్లీలో సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే ధర్మరాజు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రహదారులు, వంతెనల నిర్మాణాలకు సంబంధించి ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మంగళవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఉంగుటూరు నియోజకవర్గంలో బ్రిటిష్ నాటి కాలంలో నిర్మించిన ప్రధానమైన నారాయణపురం, గణపవరం ఆర్ అండ్ బి వంతెనలు శిథిలావస్థకు చేరటంతో నూతన వంతెనల నిర్మాణం చేపట్టాలన్నారు. కేశవరం బ్రిడ్జి నిర్మాణానికి 2018 సంవత్సరంలో శంకుస్థాపన చేసినప్పటికి ఎటువంటి నిర్మాణం చేపట్ట లేదని, ఆ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు, పుళ్ల గ్రామలలో ఏలూరు ప్రధాన కాలువ మీద ఉన్న వంతెనలు శిథిలావస్థకు చేరుకోవటంతో నూతన వంతెనల నిర్మాణం చేపట్టాలని అసెంబ్లీలో కోరారు. నియోజకవర్గంలో 197 కిలో మీటర్ల పొడువు గల 28 ఆర్ అండ్ బి రోడ్లు నిర్మించటానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధర్మరాజు విజ్ఞప్తి చేశారు.

లక్కవరంలో భారీ దొంగతనం

వృద్ధులపై దాడి చేసి కట్టేసి బెదిరించి బంగారం ఎత్తుకుపోయిన దొంగలు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం లోని ఓ ఇంట్లో సోమవారం రాత్రి భారీగా బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. లక్కవరంలో నివాసముంటున్న వందనపు రుక్మయ్య లక్ష్మీ కుమారి నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి దొంగలు భీభత్సం సృష్టించారు .వృద్ధుల పై దాడి చేసి కట్టేసి ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలతో పాటు విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ చోరీపై లక్కవరం పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.చోరీ జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ పుటేజ్ లను పోలీసులు పరిశీలిస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే జంగారెడ్డిగూడెం డిఎస్పి, రవిచంద్ర ,సర్కిల్ ఇన్స్పెక్టర్ తడికలపూడి ఎస్సై సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. క్లూస్ టీం డాగ్ స్కాడ్ బృందాలతో సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు విచారణ చేస్తున్నారు. దొంగతనం చేయడానికి ముగ్గురు వ్యక్తులు వచ్చారని భయభ్రాంతులకు గురి చేశారని బాధితులు చెబుతున్నారు.

కులధృవీకరణపత్రం ఇచ్చేందుకు అభ్యంతరమేమిటి?

కొమరం భీమ్ నాయక్ సంఘం మహాధర్నా

విశాలాంధ్ర-ఏలూరు: 10 సంవత్సరాలకు పూర్వం స్థానిక సంస్థల్లో షెడ్యూల్ తెగలకు కేటాయించిన స్థానాలకు పోటీ చేసి వార్డు సభ్యులుగా సహకార సంఘ పాలకవర్గ సభ్యులుగా ఎంపీటీసీలుగా ఎన్నికల్లో గెలిచి సామాజిక సేవలు అందించిన తమకు పది సంవత్సరాల నుండి షెడ్యూల్ తెగల కు చెందిన ధ్రువీకరణ పత్రాలను మండల రెవెన్యూ అధికారులు ఇవ్వడం లేదని కామవరపుకోటకు చెందిన కొమరం భీమ్ నాయక్ సంఘం ఆధ్వర్యంలో ఆ సామాజిక తెగకు చెందిన స్త్రీ పురుషులతో కలిసి 500 మంది మంగళవారం కామవరపుకోట తహసీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల ఐక్యవేదిక చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షులు టీవీఎస్ రాజు మాట్లా డుతూ ఏలూరు జిల్లాలో చింతలపూడి, టి నర్సాపురం మండలాలకు చెందిన నాయక్ తెగకు కుల ధ్రువీకరణ పత్రం ఇస్తున్నా రని స్థానిక తహసీల్దార్ కు అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా నుండి ఏలూరు జిల్లాలో విలీనమైన కుక్కునూరు, వేలేరుపాడు, తదితర మండలాల్లో కూడా నాయక్ తెగలకు షెడ్యూల్ తెగల ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారని కామవరపుకోట తహసీల్దార్ కు జంగారెడ్డిగూడెం ఆర్డీవోకు సర్టిఫికెట్లు ఇవ్వటానికి ఎందుకు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షెడ్యూల్ తెగ సర్టిఫికెట్ కోరేవారు

రాజకీయ అవసరాల కోసం కాదని తమ పిల్లలను చదివించుకోవడంతో పాటు డిగ్రీలు చదివి ఉద్యోగం కోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న యువతకు ఈ ధ్రువీకరణ పత్రాలు ఎంతో అవసరమని అన్నారు నాలుగు గంటల పాటు సాగిన ఈ ధర్నా అనంతరం తహసీల్దార్ ఎలీషా మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సకల సామాజిక వర్గాలకు అవసరమైన ధ్రువీ కరణ పత్రాలు అందిస్తున్నానని నాయక్ సోదరులు అడిగే ధ్రువీకరణ పత్రం ఇవ్వడం తన పరిధిలోది కాదని మీ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని నివేదించి మీకు న్యాయం చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో రాంబాబు, రాధాకృష్ణ, మేనుగుల దుర్గారావు, మళ్ళ చెన్నారావు, నల్లమ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: మహిళలు, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అంగనవాడి కేంద్రాల ద్వారా సమతుల్య పౌష్టికాహారం అందించాలని, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ పీజీ ఆర్ఎస్ సమావేశ మందిరంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రగతిపై కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో టేక్ హోమ్ రేషన్, బాలామృతం, ప్రీస్కూల్ హాజరు, బాల్య వివాహాలు, గర్భిణీ స్త్రీల, బాలింతల, పిల్లల ఆరోగ్య అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు అందుతున్న పౌష్టికాహారం తింటున్నారా లేదా పరిశీలించి గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. బాలామృతం పథకం ద్వారా ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల వయస్సు పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా తింటున్నారా లేదా పరిశీలించాలన్నారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటల ద్వారా అందిస్తున్న విద్య, పౌష్టికాహారం,

ఆరోగ్యంపై తీసుకొని శ్రద్ధ వంటి అంశాలపై తల్లిదండ్రులకు వివరించాలన్నారు. జిల్లాలో 18 సంవత్సరాల లోపు పోస్టర్ కేర్ పిల్లలు ఎంతమంది ఉన్నారో గుర్తించి డేటా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ నూరు శాతం లక్ష్యాన్ని సాధించి రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను కోరారు. సమావేశంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, నోడల్ అధికారి పి.విజయలక్ష్మి, ఈవో సుజాత, సిడిపిఓలు వి.వాణి విజయరత్నం, టివిఎల్ లక్ష్మీకాంతం, యు.ఊర్మిళ, ఎం.ఉమ, ఎ.కృష్ణకుమారి, టి.ఎల్.సరస్వతి, ఎం. శ్రీలక్ష్మి, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు చక్కని ప్రయాణ, వసతి సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాల స్వీకరణకు వెళ్లే అభ్యర్థులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చక్కని వసతి, రవాణా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక

కలెక్టరేట్లో మంగళవారం మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు అమరావతికి ప్రయాణ ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మెగా డీఎస్సీ లో ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 25వ తేదీన వెలగపూడిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని, ఈ కార్యక్రమా నికి అభ్యర్థులను తీసుకువెళ్లేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మెగా డీఎస్సీ లో 1063 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, జోనల్ పోస్టులకు సంబంధించి ఈ జిల్లా వాసులు 168 మంది ఉన్నారని, మొత్తం 1231 మంది అభ్యర్థులు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వారు ఉన్నారని, వారికి ఈనెల 25 వ తేదీన అమరావతిలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నియా మక పత్రాలు అందిస్తారని తెలిపారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సమగ్ర శిక్షా ఏపిసి పంకజ్ కుమార్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి .జె. అమృతం, జిల్లా ప్రజారవాణాధికారి ఎస్.కె. షబ్నమ్, డిఇఓ శ్రావణ్ కుమార్, తహసీల్దార్ గాయత్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

జాతీయ పతాకస్ఫూర్తిని నింపుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: మన జాతీయ జెండా జాతి ఆత్మ గౌరవాన్ని సూచిస్తుందని, యువత తమ గుండెల నిండుగా జాతీయ పతాక స్ఫూర్తిని నింపు కోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ

కళాశాలలో ఎన్ఎస్ఎస్ వారోత్సవాల్లో భాగంగా భారీ జాతీయ జెండాను విద్యార్థులు మంగళవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కే.జే.ప్రసూన మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవాభావం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. ఇటీవల వరద బాధితుల సహాయార్థం ప్రజల వద్ద నుండి విరాళాలు వసూలు చేసి కలెక్టర్ కు అందజేసిన విషయం ప్రిన్సిపాల్ గుర్తు చేశారు. ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాంఘిక సేవలో ముందుంటారని కళాశాల ఎన్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జాతీయ జెండా ప్రదర్శన దేశ సమగ్రతను సార్వభౌమాధికారాన్ని సగర్వంగా ప్రకటిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పి.అరవిందస్వామి, జి.ఉమామహేశ్వరి, ఎల్.నరసింహారావు, జి.ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వరద ప్రవాహం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జంగారెడ్డిగూడెం మండలం కొంగవారి గూడెం కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది.

రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 83.50 మీటర్లు కాగా ప్రస్తుతం 82.60 మీటర్లకు వరద నీరు చేరుతుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఇన్ఫ్లో 2250 క్యూసెక్కుల నీరు రావటంతో 1000 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.

పేదల ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి : కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర - ఏలూరు: పేదల గృహ నిర్మాణాలను నిర్దేశించిన సమయంలోగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం-1 కింద

పేదల ఇళ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టరేట్ నుండి మంగళవారం గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస యోజన -1 ఓ కార్యక్రమంలో దశలవారీ లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు జిల్లాకు కేటాయించిన 12 వేల 345 ఇళ్ల నిర్మాణ లక్ష్యానికి,10 వేల 240 ఇళ్ళు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 2105 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేసే విధంగా ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పేదల గృహ నిర్మాణ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నిర్దేశించిన లక్ష్యాలు సాధించకపోవడంపై గృహ నిర్మాణ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణ ప్రస్తుత దశ నుండి తదుపరి దశకు తీసుకువెళ్లేలా గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్య సాధనలో వెనుకబడిన పెదవేగి, చాట్రాయి, జంగారెడ్డిగూడెం రూరల్ మండల ఇంజనీరింగ్ సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకుని నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ, జిల్లాలోని గృహ నిర్మాణ శాఖ ఈఈ లు, డిఈ లు, ఏఈ లు,ప్రభృతులు పాల్గొన్నారు.

రాయకుదురు సొసైటీ చైర్మన్‌గా తోట

విశాలాంధ్ర- వీరవాసరం: సొసైటీ పురోభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతన చైర్మన్ తోట బుజ్జి తెలిపారు. రాయకుదురు విశాల సహకార పరపతి సంఘం(సొసైటీ) త్రిసభ్య కమిటీ చైర్మన్ గా తోట విజయ్ కుమార్ (బుజ్జి) త్రిసభ్య కమిటీ సభ్యులు

మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో ప్రతిఒక్క రైతుకు అందుబాటులో ఉంటూ వారి సహాయ సహకారాలతో సొసైటీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి యల్లబండి శ్రీనివాస ప్రసాద్, డైరెక్టర్ జుత్తిగ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ అడ్డాల రాము, తోట ఆదిబాబు, మొఖమట్ల దుర్గాప్రసాద్, గుడాల వెంకటేశ్వరరావు, బొరుసు వెంకట సత్యనారాయణ, బ్యాంక్ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

డీఎన్నార్ లో ముగిసిన హాకథాన్

విశాలాంధ్ర -భీమవరం: డి.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఇంటర్నల్ ఇన్నోవేటివ్ లెర్నింగ్ హాకథాన్ మంగళవారం విజయవంతంగా ముగిసింది.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థి బృందాలు సమస్యా పరిష్కారాలపై తమ సృజనాత్మక ఆలోచనలు సమర్పించగా మూడు ఉత్తమ బృందాలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ గాదిరాజు బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అంజన్ కుమార్, కన్వీనర్ డాక్టర్ ఎస్.రవిచంద్, హెచ్ఓడిలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా వర్జీనియా పొగాకు ధర

రైతుల హర్షం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : వర్జీనియా పొగాకు ధరలు రైతులకు సంతోషాన్ని కలగజేస్తున్నాయని కొయ్యలగూడెం వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు కాకర్ల నంది పేర్కొన్నారు. మంగళవారం పొగాకు వేలం కేంద్రంలో రైతు ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. దాదాపు డెభై సంవత్సరాల వర్జీనియా చరిత్రలో430 గ్రేటెస్ట్ ధర పలికి ఆల్ టైం రికార్డ్ సృష్టించింది అన్నారు. ప్రస్తుత సీజన్లో 209తో ప్రారంభమైన కేజీ పొగాకు ధర 430 రూపాయలకు చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వర్జినియా టొబాకో బోర్డు తీసుకున్న ప్రత్యేక చర్యల వలన ఆశాజనకమైన ధర లభించింది అన్నారు. బ్రెజిల్,జింబాబ్వే తదితర వర్జీనియా పండిస్తున్న దేశాలలో కాంట్రాక్ట్ ఫార్మింగ్ విధానం వలన అక్కడి రైతాంగం

దెబ్బతినగా, మనదేశంలో అమలు చేస్తున్న ఆక్షన్ విధానం కలిసి వచ్చింది అన్నారు. ఆక్షన్ మరో వారం పది రోజులలోగా ముగిస్తే రైతులకు ప్రయోజనం చేకూరడంతోపాటుగా వచ్చే సీజన్లో తోటలు వేసుకోవడానికి అనువైన కాలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, మద్దుపోయిన శ్రీను, దగ్గు సత్తిబాబు, అడపా సత్తిబాబు, దుగ్గిరాల బోసు, యాగంటి సుధాకర్, రాఘవరావు, గద్దె సురేష్, తోటకూర శ్రీనివాస్, పల్లి గణపతి, పారేపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గ్రేడ్ వన్ వీఆర్వోలకు న్యాయం చేయండి

వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర

విశాలాంధ్ర-ఏలూరు: గ్రేడ్ వన్ వీఆర్వోలకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని కలిసి గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం భూపతి రాజు రవీంద్ర రాజు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేస్తున్న గ్రేడ్ 1, వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతులు కల్పించాలని గత రెండు సంవత్సరాల అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. నేటి వరకు ఆ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులు అర్హులైన గ్రేడ్ 1, వీఆర్వోలతో భర్తీ చేయాలని విజ్ఞప్తి

చేశారు.

గ్రేడు2 విఆర్ఓలకు ప్రొబిషన్ కు సంబంధించి ఉమ్మడి జిల్లాలో సర్వే ఎగ్జామ్స్, సిపిటి,పాసైనవారికి తక్షణ ప్రొబిషన్ డిక్లేర్ చేయాలని కోరారు.గ్రేడ్ 2 వీఆర్వోలకు గ్రేడ్ 1 పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే వీఆర్వోలకు పదోన్నతులకు సంబంధించి ప్రతిపాదనలను పంపమని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, ఏలూరు జిల్లా కోశాధికారి రవికుమార్, కొవ్వూరు డివిజన్ అధ్యక్షులు ఎ. ప్రభాకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో తనిఖీ

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కంసాలగుంట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం (కోడ్ నెంబర్ 208) ను ఎంపీడీవో జీయర్ మనోజ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. మెనూను పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందిస్తున్నది లేనిది పరిశీలించారు. పిల్లల బరువుని చూసి బరువు తక్కువ ఉన్న పిల్లల మీద ప్రత్యేక

శ్రద్ధ చూపాలని అంగన్వాడి కార్యకర్తకు సూచించారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేయించి పిల్లలకు సకాలంలో పెట్టాలని అంగన్వాడి కార్యకర్తకు ఎంపీడీవో సూచించారు.

CHANGE OF NAME

I, Kukkala Madhusudhana Rao S/o Kukkala Krishna Murthy, Resident Address: 10-3-37, Chinaranganipalem, Bhimavaram, Wg Dist, AP-534201. I, Have Changed My Name From **Kukkala Madhusudana Rao (Old Name)** to **Kukkala Madhusudhana Rao (New Name).** Hence After All My Documents And Correspondence Will Be Continue With My New Name **Kukkala Madhusudhana Rao.**

CHANGE OF NAME

I, Kukkala Sri Lakshmi Joshnaa D/o Kukkala Madhusudhana Rao, Resident Address: 10-3-37, Chinaranganipalem, Bhimavaram, WG Dist, AP-534201. I, Have Changed My Name From **Kukkala Sri Lakshmi (Old Name)** to **Kukkala Sri Lakshmi Joshnaa (New Name).** Hence After All My Documents And Correspondence Will Be Continue With My New Name **Kukkala Sri Lakshmi Joshnaa.**

ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : ప్రభుత్వాలు అందించే వైద్య సౌకర్యాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జీలుగుమిల్లి సొసైటీ చైర్‌పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు సూచించారు. మంగళవారం అంకన్న గూడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో స్వస్థ నారి సశక్తి

పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని మహిళల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు ఉచితంగా చేస్తారని అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంగన్వాడి స్టాల్ ఏర్పాటు చేసి పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం. వసంతరావు, రాచన్నగూడెం పిహెచ్సి వైద్యాధికారి సిహెచ్ చైతన్య కుమార్ ,పైదా వెంకటేశ్వరరావు, సోయం ప్రకాష్ ,గోపి, అంగన్వాడి సూపర్వైజర్ కె. వెంకాయమ్మ, వైద్య సిబ్బంది కె. వెంకన్న బాబు, సోమాలమ్మ, జి. వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

మ్యాజిక్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎంపీడీవో మనోజ్

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కంసాలగుంట గ్రామంలో ఉపాధి హామీ పథకం లో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన మ్యాజిక్ డ్రైన్ పనులను ఎంపీడీవో జీ ఆర్ మనోజ్ మంగళ వారం పరిశీలిం చారు. జరుగుతున్న పనులలో పొడవు వెడల్పు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఉన్నది లేనిది టేపుతో కొలతల వేసి పరిశీలించారు. ఈ సందర్భంగా మనోజ్

మాట్లాడుతూ మ్యాజిక్ డ్రైన్ ను ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఉంగుటూరు మండలం కంసాలిగుంట గ్రామానికి ఉపాధి హామీ పథకంలో సుమారు రూ.20 లక్షలు నిధులు కేటాయించిం దన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ఉపాధి హామీ పథకం సిబ్బందికి, గుత్తే దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఉపాధి పథకం సాంకేతిక సహాయకులు, ప్రసన్న కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యపరిరక్షణ ముఖ్యం

విశాలాంధ్ర - వేలేరుపాడు : ప్రస్తుత ఒత్తిడి జీవనంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని రేపాకగొమ్ము సర్పంచ్ సోడే వెంకమ్మ, డిడిఓ డాక్టర్ షేక్ అఖీభ్ షరీఫ్ లు పేర్కొన్నారు. మండలంలోని రేపాకగొమ్ము 2 సచివా లయంలో మంగళవారం స్వస్త్ నారి స్వశక్త్ అభి యాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు, వైద్యసేవలు, పి వి టి

జి సేవల్లో భాగంగా 104 సంచార చికిత్సా సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పరిసరాల పరిశు భ్రత, ఆరోగ్య నియమాలపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన ఆహార నియమాలు పాటించకపోతే అనేక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని పటం మౌనిక (ఆయుష్),సి హెచ్ ఓ బి.మురళీకృష్ణ, ఏఎన్ఎం తుట్టి మహాలక్ష్మి, 104 సంచార చికిత్స జిల్లా డిఎం తేనె విజయబాబు, లంక హరీష్, డిఈఓ మట్టా విజయ్, సిబ్బంది బర్ల అనిల్, ఆశాలు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ అన్నారు. దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో మంగళవారం నాడు హెల్త్ అండ్ ఎల్ ఎస్ సెంటర్లో దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సేవలు నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సత్యవతి పిహెచ్ఎన్ విజయలక్ష్మి హెచ్ వి విజయ్ కుమారి ఎం.ఎల్.హెచ్.పి లు వనిత రాజకుమార్ వినీత ప్రియాంక జయశ్రీ గౌతమి ఏఎన్ఎంలు రామలక్ష్మి శాంతి కుమారి కుసుమ హెల్త్ అసిస్టెంట్లు రాజు నాగేశ్వరరావు ఆశ వర్కర్లు అంగన్వాడీలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి

విశాలాంధ్ర - దేవరపల్లి : ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడు తుందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు . దేవరపల్లిలో మంగళవారం దేవరపల్లి గ్రామానికి చెందిన మేడేపల్లి సత్యవతి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి 59900 రూపాయల చెక్కును ఆమె అందజేశారు. కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆండ్రు అనిల్ దేవరపల్లి సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు స్తంభాలజనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కంబాల సత్తిబాబు గోపాలపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి. సువర్ణరాజు గౌరవాధ్యక్షుడు కార్యదర్శి సూరిశెట్టి బాలు అడబాల మణికంఠ కొండపల్లి రమేష్ మర్దరమేష్ మాధవరపు వెంకటేశ్వరరావు మడాల సుందర్ సింగ్ కూటమి నేతలు పాల్గొన్నారు

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

- జి.ఎస్.ఎల్ విద్యాసంస్థల్లో ఘనంగా ఎన్ఎస్ఎస్ వేడుకలు

- రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎం.సుధాకర్

విశాలాంధ్ర - రాజా నగరం : విద్యార్థులు, యువత చిన్నప్పటి నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలనీ జాతీ య సేవా పథకం (ఎన్ ఎస్ఎస్) రాష్ట్ర అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ అన్నారు. ప్రపంచ ఎన్ఎస్ ఎస్ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని జిఎస్ఎల్ విద్యాసంస్థలలో మంగళవారం జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశభక్తి, పౌర స్పృహ, బాధ్యతాయుతమైన ప్రవర్తన, నాయకత్వ లక్షణాలు వంటి ఉత్తమ గుణాలను అలవర్చుకోవ డానికి ఎన్ఎస్ఎస్ ఒక అద్భుతమైన వేదిక అన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజ సేవలో పాల్గొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అతిధులను విద్యాసంస్థల ప్రతినిధులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూని వర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ హరి కృష్ణంరాజు, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వాణి మాధవి.కె,ఇతర పిఓ లు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దేవంలో ఆగని గేదెల మరణాలు

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో గేదెల వరుస మరణాలు ఆగలేదు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సత్వర నిర్ణయంతో పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులు సూచించిన కొన్ని మందులు వాడారు. మందులు వాడినప్పటికి వ్యాధి సోకిన గేదెలు రైతులకు దక్కలేదు. వ్యాధి బారిన పడ్డ గేదెలు ఒక్కొక్కటి గా మిగిలిన రెండు కూడా మృతి చెందాయి. జిల్లా కలెక్టర్ పరిశీలించే నాటికి వైద్యం పొందు తున్న జమ్ములు శ్రీనివాస్‌కు చెందిన గేదె రెండు రోజుల క్రితం చనిపోగా, చివరిగా వ్యాధి సోకిన గెడ్డం మణికంఠ అనే రైతు కు చెందిన గేదె కూడా మంగళవారం మృతి చెందింది. మొత్తం మీద వైద్యాధికారులు ఎంత ప్రయత్నించినావ్యాధి సోకిన గేదెలకు మృతి తప్పలేదు. వీటితో గ్రామం లో చనిపోయిన గేదెల సంఖ్య 33 కి చేరింది. ఇప్పటికైనా గేదెలు కోల్పోయిన రైతుల కు సహాయం అందించాలని పలువురు కోరుతున్నారు.

పామాయిల్ రైతులను ఆదుకోండి : ఎమ్మెల్యే మద్దిపాటి

విశాలాంధ్ర - గోపాలపురం : దేశీయ ఆహార ఉత్పత్తులు అయిన పామాయిల్ రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఎంఎల్ఏ మద్దిపాటి వెంకటరాజు అసెంబ్లీ సమావేశం లో తన గళాన్ని వినిపించారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పామాయిల్ రైతుల సమస్యలను స్పీకర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లారు. తమ ప్రాంతంలో సుమారు 60,000 వేల ఎక రాలలో రైతులు పామాయల్ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. అయితే దేశీయంగా తయారయ్యే ఆహార ఉత్పత్తులలో కేవలం 30శాతం మాత్రమే భారతదేశంలో ఉత్పత్తి జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ఘనంగా గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తుండగా తమ ప్రాంత (మెట్ట ప్రాంత) అభివృద్ధికి సహకరించాలని కోరారు. పామాయిల్ తోటలు (క్రాఫ్ట్ కటింగ్) సందర్భంలో గెలలను కటింగ్ చేసే సందర్భాల్లో కార్మికులు తో పటు రైతులు కూడా విద్యుత్ ఇతర సందర్భాల్లో మరణాలు సంభవిస్తున్నా యని వారి కుటుంబాలను ఆదుకోవ లసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. పామాయిల్ తోటల మధ్యలో కరెంటు వైర్లు ఉన్న కారణంగా కొన్ని సందర్భాల్లో విద్యుత్ ఘాతంతో కార్మికులు మృతి చెందుతున్నారని, వారి సంక్షేమా నికి కొన్ని ప్రత్యేకమైన పథకాలను అమలు చేయవలసిన అవసరత ఉందన్నారు. విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న పామాయిల్ రైతుల కు కనెక్షన్ల మంజూరు విషయంలోవిద్యుత్ శాఖ సహకరించి 25 కే.వి16కెవి కనెక్షన్లు త్వరగా అందించేందుకు సహకరించాలన్నారు.

మహిళలు వైద్యశిబిరాలను సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గోపాలపురం : మహిళలకు ఏర్పాటు చేసన వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పడమటి శ్రీనివాసరావు కోరారు. బుధవారం స్థానిక సచివాలయం 2 ద్వారా ఏర్పాటుచేసిన స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని వైద్యాధి కారిణి డాక్టర్ కావ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకమైన శిబి రాలు ఏర్పాటు చేస్తున్నాయని వీటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ నవ్య శ్రీ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య పరిరక్షణ విషయంలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, పౌష్టికాహారం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకొని తనతో పాటు తన కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు వంగల సత్యనారాయణ, వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్లు త్రిమూర్తులు, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కడియం : వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి గౌరవ్ సౌర్ ను, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కెఆర్ సూర్యనారాయణ, ఎం రమేష్ కుమార్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సిహెచ్.విల్సన్ పాల్, వైద్య ఆరోగ్య శాఖ కు చెందిన ఇతర జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు తాడేపల్లి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన జి.ఓ 143 రద్దు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని, ప్రమోషన్లు కల్పించాలని, ఉద్యోగ నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని, తొలగించిన పురుష హెల్త్ అసిస్టెంట్లను మరల విధులలోనికి తీసికోవాలని, ఎఫ్.ఆర్.ఎస్.విధానం రద్దు చేయాలని, మొదలగు ముఖ్య సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన గౌరవ్ సౌర్ మాట్లాడుతూ, కొద్దిరోజులలో మరలా విపులంగా చర్చించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు వై మోహనరావు, కోనసీమ జిల్లా కార్యదర్శి కె మల్లిబాబు, వైజాగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, కర్నూలు నాయకురాలు మంజుల దేవి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లి గ్రామంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో స్వస్తి నారీ స్వసస్థి పరివార అభియాన్ మెడికల్ క్యాంపు గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. క్యాన్సర్, బిపి, షుగర్, వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై వైద్యులు ప్రజలకు సూచనలు ఇచ్చారు. మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కరాటం సూర్య భాస్కర రావు, వెంకటేశ్వర కళాశాల కరస్పాండెంట్ కెవి ఆర్ఎన్ నరసింహారావు, పిఏసిఎస్ డైరెక్టర్ కొలిశెట్టి జయప్రకాష్, ఎంపీటీసీ సత్తి ఆదిలక్ష్మి సూరిబాబు, గ్రామ సచివాలయం కార్యదర్శి గణపతి, నల్లా సతీష్, వీఆర్వో గంధం దొరబాబు, కళాశాల ప్రిన్సిపల్ కె మనోహర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సమనస రాంబాబు, వీరవేణి, వైద్యులు అమృత, అన్నామని, హేమ విజిత, పద్మజ, ఎం జ్యోతి, శివకుమార్, ఆనంద్ శేఖర్, అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రాజేష్, యాలంగి వరప్రసాద్, జాన్ పాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సంధానకర్తలుగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్) కార్యక్రమం అమలులో వార్డు సచివాలయ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ పేర్కొన్నారు. జీరో పావర్టీ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పీ4 విధానం అమలుపై ఆనం కళాకేంద్రంలో వార్డు సచివాలయ కార్యదర్శులకు మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. 2047 నాటికి విజన్ స్వర్ణాంధ్ర సాధన కోసం నిర్దేశించిన పది లక్ష్యాల్లో భాగంగా పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అదనపు కమిషనర్ అన్నారు. దీని ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు వీలు కలుగుతుందన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శులకు సంధానకర్తలుగా సచివాలయ ఉద్యోగులు వ్యవహరిస్తారని చెప్పారు. ఇందులో భాగంగా మార్గదర్శకులు, బంగారు కుటుంబాలతో ముందుగా సమావేశం ఏర్పాటు చేసి అనుసంధానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి.శైలజ వల్లి, ఏఎస్ఓ కె.ప్రసాద్, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎ.ఎస్.వి.హరికృష్ణ, యంగ్ ప్రొఫెషనల్ కె.దుర్గా భవాని, వార్డు సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

పేకాట శిబిరం పై పోలీసుల దాడి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో రఘుదేవపురం గ్రామ పంచాయితీ పరిధిలో సోమవారం రాత్రి సమయంలో పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పేకాట శిబిరం పై పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని, 16300 నగదును స్వాదీనం చేసుకొని ఎస్ ఐ డి రామ్ కుమార్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి రామ్ కుమార్ మాట్లాడుతూ చట్టాన్ని ఉల్లంఘించి ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజల శాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోంటామని అన్నారు. అలాగే మీ గ్రామాల్లో జూదాలు, కోడి పందాలు వంటి ఎవ్వరైన నిర్వహిస్తే పోలీసులకు తెలపాలని, యువత చెడు వ్యసనాలకు బానిసలు అయ్యి వారి బంగారు భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని హితవు పలికారు.

పి4పై సచివాలయం సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో సీతానగరం గ్రామంలో గల మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో మూర్తి ఆధ్వ ర్యంలో సచివాలయం సిబ్బందికి పి4 కార్యక్రమం పై శిక్షణను ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో దారిద్ర్య రేఖకు క్రింద ఉన్న కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి కొంత మంది సంపన్నులు దత్తతు తీసుకొని వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు రూపొందించిన కార్యక్రమం పి4. ఈ పి4 అన్ని గ్రామాలలో ఉన్న సచివాలయం సిబ్బంది అమలు పై పర్యవేక్షణ చేసే విధంగా వారికి శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా పి4 హరుహులు జాబితాను సిద్ధం చేసి సిబ్బందికి మ్యాపింగ్ కూడా చేయడం జరిగింది. కావున అధికారులు ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణకు సచివాలయం సిబ్బంది నల్ల రిబ్బన్లు పెట్టుకొని హాజర య్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపాల్, కంప్యూటర్ అసిస్టెంట్లు జగదీష్, సతీష్, అన్ని గ్రామాల సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పెయింటింగ్‌కు జిల్లా స్థాయిలో రెండోబహుమతి

జిల్లా స్థాయిలో రెండవ బహుమతి విశాలాంధ్ర - పెదపూడి : అమ్మాయిలను కాపాడుకుందాం (సేవ్ గర్ల్ చైల్డ్) అని ఇతివృత్తంతో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన వివిధ పోటీల్లో పెయింటింగ్ విభాగంలో జిల్లా స్థాయిలో స్థానిక పెదపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని కుమారి ఎస్ నిక్షిత వీరవెంకటదుర్గ ద్వితీయ స్థానం సాధించి మూడు వేల రూపాయల పారితోషికాన్ని గెలుచుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ విద్యార్థినిని అభినందించారు. గైడ్ టీచర్ రాజ్యలక్ష్మి చక్కటి శిక్షణ ఇచ్చి ఈ విజయంలో కీలకపాత్ర వహించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని పాఠశాల బృందం విద్యార్థినిని ఆశీర్వదించారు. అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఈ బహుమతిని జిల్లా ముఖ్య అధికారుల చేతుల మీదుగా అందజేస్తారని తెలియజేశారు.

మోదీకి కృతజ్ఞతా ర్యాలీ

విశాలాంధ్ర - అమలా పురం : అమలాపురం పట్ట ణంలో జీఎస్టీ పేదలకు వరం, ప్రధాన మంత్రి నరేం ద్ర మోడీ అందించిన ప్రజా రంజకమైన జీఎస్టీ గురించి హర్షం వ్యక్తం చేస్తూ మోడీకి ధన్యవాదాలు తెలియజేస్తూ మంగళవారం ప్రదర్శన ర్యాలీ జరిగింది. సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా ఇప్పుడు వరకు ఉన్న జీఎస్టీ స్లాబులను తీసివేసి రెండు స్లాబులు రెండు షాపులకు మాత్రమే పరిమితం చేస్తూ 28% ఉన్న 18% నిత్యవసర వస్తువులు అయితే జీఎస్టీ జీరో చేసి ఒక పండుగ వాతావరణం కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్లకార్డులతో జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన అతి వైభవంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మానేపల్లి అయ్యాజి వేమ, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ పాల్గొ న్నారు. జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రోజున జీఎస్టీ విషయంలో కూడా సామాన్య మధ్యతరగతి ప్రజలకు అండగా ఉండేలా వారికి ఆర్థిక స్వాలంబన కలిగి తక్కువ ఖర్చు ఎక్కువ ఆదాయం అనే రీతిగా అందించిన, ఈ జీఎస్టీ హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, జిల్లాలో ఉన్న అన్ని మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూరియా పంపిణీలో అవకతవకలపై
ఒమ్మంగి సొసైటీకి రూ.25 వేలు జరిమానా

కలెక్టర్ ఉత్తర్వుల్ని సొసైటీకి పంపించామన్న ఏవో అమృత

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి సహకార వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్)లో ఇటీవల జరిగిన యూరియా పంపిణీలో అవకతవకలు జరిగాయని పత్రికల్లో కథనాలు రావడంతో పాటు రైతుల కేవైసీ తీసుకోకుండా, ఒక్కో రైతుకు అధికంగా యూరియా సరఫరా చేసినట్టు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి ఈ నెల 3 తేదీన గోప్యంగా విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంపై నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయక ఆయన ఒమ్మంగి సొసైటీకి రూ.25 వేలు జరిమానా విధించారని ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారి జోకా అమృత తెలిపారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో ఒమ్మంగి సొసైటీలో సుమారు 93 టన్నుల యూరియాను రైతులకు నేరుగా లారీల నుండే సరఫరా చేసేసామని సొసైటీ అధికారుల మాటలకు, అసలు ఒమ్మంగి గ్రామానికి యూరియా లారీలే రాలేదని స్థానిక, రైతులు పరిసర గ్రామాల రైతులు చెబుతుండడంతో సొసైటీ పై వ్యవసాయ అధికారులు చేసిన విచారణ కంటి మొక్కుబడిగా ఉందని దీనిపై మరింత పారదర్శకంగా విచారణ చేపట్టాలని సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులు కోరుతున్నారు.

మల్లిశాలలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : అసెంబ్లీలో మంగళవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మంత్రివర్యులు పాజిబిలిటీ ఉందో లేదో అన్నది పరిశీలిస్తామని అన్నారని దీనిపై ఈ సభకు గౌరవ మంత్రికి విన్నవించుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాలుగోసారి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈ మధ్యనే సభను కూడా నిర్వహించుకున్నామని ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలోనూ ఒక పారిశ్రామికవేత్త, ఒక వ్యవసాయదారుడు, ఒక సర్వీస్ మాన్ ఉండాలనుకున్నారో ఆ ఆలోచనకు అనుగుణంగా జగ్గంపేట నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉన్న ప్రాంతం జాతీయ రహదారికి 12 కిలోమీటర్ల దూరంలో, కాకినాడ పోర్ట్‌కి 50 కిలోమీటర్ల దూరంలో, విమానాశ్రయానికి 31 కిలోమీటర్ల దూరంలో ఉన్న జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో గల 525 ఎకరాలు స్థలాన్ని ఇండస్ట్రియల్ పార్కుకి కేటాయించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. ముఖ్యంగా జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో 42 పెంకు పరిశ్రమలు ఉండేవని వాటి ద్వారా 4,000 మంది పైబడి ప్రత్యక్షంగాను 1500 మందికి పైబడి పరోక్షంగాను జీవనోపాధి పొందే వారిని మారుతున్న కాలానికి అనుగుణంగా స్లాబ్ సిస్టం రావడంతో పెంకు పరిశ్రమలు మూతపడ్డాయని అన్నారు. వ్యవసాయ ఆధార ప్రాంతమైన జగ్గంపేట నియోజకవర్గంలో ఇప్పుడు దేవి ఫిషర్స్ రొయ్యల ఫ్యాక్టరీ తప్ప మరొక పరిశ్రమ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు అందిస్తానని హామీ ఇచ్చారని, ఆ మీలో భాగంగా 525 ఎకరాలను ఇండస్ట్రియల్ పార్క్ కేటాయించి ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని దీనికి మంత్రివర్యులు పాజిబిలిటీ ఇచ్చి ఆమోదించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో అన్నారు.

సౌత్ ఇండియా కరాటే పోటీల్లో జిల్లాకు ఓవరాల్ ఛాంపియన్ షిప్

విశాలాంధ్ర - సామర్లకోట : ఈనెల 21వ తేదీ ఆదివారం విశాఖపట్నంలో జరిగిన సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభను కనపరిచి ఓవరాల్ మొదటి చాంపియన్ షిప్‌ను కైవశం చేసుకున్నారు. ఈ మేరకు విజేతలైన విద్యార్థులను అభినందించే కార్యక్రమం సామర్లకోట లయన్స్ క్లబ్ భవనంలో మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్ నాయకులు, సామర్లకోట కోచ్ డి శంకర రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు, కార్యదర్శి బడుగు సీతారామ రాజు(బాబీ), కోశాధికారి ఏలేటి రమేష్, జిల్లా చైర్మన్ చిత్తులూరి వీర్రాజు(రాజా)లు ముఖ్య అతిథులుగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు దశాబ్దకాలంగా కరాటే కోచ్ శంకర్ శిక్షణలో వందలాది మంది ఆత్మరక్షణ విద్యను అభ్యశించడంతో పాటు జాతీయ స్థాయిలోనూ రాణించి సామర్లకోట, కాకినాడ పట్టణాలకు ఎంతో గుర్తింపు తీసుకు వచ్చారన్నారు. కోచ్ శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట, కాకినాడ, రాజమండ్రి ప్రాంతాలనుంచి 102 మంది విద్యార్థులను టోర్నమెంట్‌కు తీసుకెళ్లగా 46 మంది విద్యార్థులు పతకాలు సాధించారని, కరాటేలో వివిధ విభాగాల్లో 7గురు బంగారు పతకాలు, 11మంది వెండి పతకాలు, 28 మంది రజిత పతకాలు సాధించడంతో పాటు ఓవరాల్ మొదటి చాంపియన్ షిప్ ట్రోఫీని కూడా సాధించారన్నారు. వీరిలో సామర్లకోట విద్యార్థులు 20 మంది ఉన్నట్టు ఆయన తెలిపారు. కాగా ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులకు లయన్స్ నాయకులు పతకాలు, ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. అలాగే విద్యార్థుల విజయానికి కారకులైన కోచ్ శంకర్‌ను లయన్స్ నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కాకినాడ, రాజమండ్రి కోచ్‌లు ఎం ప్రసన్న కుమార్, కె భద్రి, కె జానకిరామ్, లయన్స్ నాయకులు మేకా శ్రీనివాసరావు, గుండు శంకర్రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళ ఆరోగ్యమే కుటుంబ బలం : డాక్టర్ చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : మహిళల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి బలం అని మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలని క్రమం తప్పకుండా పరీక్ష చేసుకుంటూ సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలయన్స్ ఇంటర్నేషనల్ పాస్టర్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప పీహెచ్సీ వద్ద స్వచ్ఛ నారి శశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశిష్ట అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎంఎల్‌హెచ్‌పి సౌజన్య అధ్యక్షత వహించిగా జనసేన మండలాధ్యక్షులు బండారు మురళి, టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకన్న, రాష్ట్ర జనసేన కార్యదర్శి గంగా ధర్, కొండబాబు, పండు, పిహెచ్సి వైద్యులు, వైద్య సిబ్బంది, అలయన్స్ సౌత్ ఇండియా ట్రెజరర్ వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శిబిరానికి విచ్చేసిన వారికి పండు భోజనం వసతి ఏర్పాట్లు సహకరించారు. ఈ కార్యక్రమంలో మురళి, గంగాధర్, రమేష్, కోన వెంకటలక్ష్మి ప్రసాద్, కూటమి నాయకులు ప్రసంగించారు.

జిల్లాస్థాయి డిబేట్స్‌లో అరట్లకట్ట విద్యార్థులకు ప్రథమ బహుమతి

విశాలాంధ్ర - కరప : అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికా దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా స్థాయి డిబేట్స్ పోటీలు కాకినాడలో నిర్వహించగా ఈ పోటీలకు అరట్లకట్ట హైస్కూల్లో నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొని ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారనీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. కొట్టు అఖిల్ కుమార్, బత్తుల ఐశ్వర్యాంబిక పదవ తరగతి చదువుతున్నారని వారికి 5000 చొప్పున బహుమతులు అందజేశారు. విద్యాకమిటీ, ఉపాధ్యాయులు అభినందించారు.

ముమ్మిడివరం రోడ్డపనులకు నిధులు మంజూరు చేయాలి

అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడి వరం నియోజకవర్గంలోని రహదారులు సమస్యను మంగళ వారం జరిగిన శాసనసభ సమావేశంలో స్పీకర్ దృష్టికి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తీసుకు వెళ్లారు. ప్రధానంగా ముమ్మిడివరం- కాట్రేనికోన రహదారి (ఇనాపురం మీదుగా) రూ. 23.61 కోట్లు,మురమళ్ళ-ఎదుర్లంక రహ దారి (ఐ పోలవరం మార్గంగా) రూ.1.25 కోటి, కాకి నాడ యానం నేషనల్ హైవే నుండి కాకినాడ-ద్రాక్షా రామ స్టేట్ హైవే (జి వేమవరం నుండి గొర్రిపూడి వరకు) రూ.10.44 కోట్లు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇవి ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ పోలవరం, తాళ్ళరేవు మండలాల్లోని అనేక గ్రామాలకు అనుసంధానం కల్పించే అత్యంత కీలకమైన రహదా రులనీ, ఈ రోడ్లు పూర్తిగా పాడై, ఇటీవలి భారీ వర్షాలతో రహదారులు మరింత దెబ్బతిని, ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతోందనీ. ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయన్నారు. ఇది ప్రజల నిత్య జీవితంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపు ఉందని ఎమ్మెల్యే వివరిం చారు. ప్రజల రవాణా సౌకర్యం, రక్షణ, ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, పై రహదారి పనులకు తక్షణ నిధులు మంజూరు చేయవలసిందిగా గౌరవ స్పీకర్ ద్వారా రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలిపారు.

దివ్యాంగుల పెన్షన్లపై ఫేక్ ప్రచారాలు సరికాదు

టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్మాన్ హుస్సేన్

విశాలాంధ్ర - మండపేట : రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్లపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాటాడుతూ దివ్యాంగులకు అందించే పెన్షన్ల విషయంలో తప్పుడు ప్రచారాలు చేయడాన్ని ఖండించారు. గత కొన్నిరోజులుగా దివ్యాంగులకు పెన్షన్లు ఇవ్వడం లేదని కొన్ని పత్రికలు, న్యూస్ ఛానల్స్ తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో కొంతమంది నాయకులు, అధికారులు ఒత్తిడి చేసి ఆరోగ్యంగా ఉన్న వారిని కూడా దివ్యాంగులుగా చూపించి సర్టిఫికెట్లు జారీ చేయించారని ఆరోపించారు. ఈ విధంగా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి లబ్ధి పొందినవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సల్మాన్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అసలైన దివ్యాంగులకు ప్రతినెలా ఎటువంటి ఆటంకం లేకుండా పెన్షన్లు అందజేస్తోందని స్పష్టం చేశారు. టెక్నికల్ సమస్యల కారణంగా కొందరి పెన్షన్లు ఆగిపోవడాన్ని సైతం సచివాలయ సిబ్బంది వెంటనే సరిచేసేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.

కాట్రేనికోన పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర - కాట్రేనికోన : జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారు లపై ఫ్రెండ్లీగా వ్యవహరించి, ఫిర్యాదు లను సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్ కేసుల విచారణ పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్సై అవినాష్ రికార్డులను ఎస్పీకి నివేదించారు.

రాయవరంలో స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్

విశాలాంధ్ర - పిఠాపురం : స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పిఠాపురం మండలం రాయవరం గ్రామంలో విరవ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని చేపట్టారు. ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు అన్ని విభాగాల పరీక్షలు నిర్వహించి ప్రజలకు మందులు అందజేశారు. పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు మాదేపల్లి శ్రీనివాస్ ఈ వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాదేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పిఠాపురం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కూరాఆకుల కృష్ణ, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర - కరప : జాతీయ పదవ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని స్థానిక చంద్రన్న సమావేశం మందిరంలో మంగళవారం గురజానపల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద శిబిరం ఏర్పాటు చేసి రోగులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ దివ్య పేర్కొన్నారు. రోగ నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చారు.

పి మల్లవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీ పరిధిలోని సచివాలయం 1, 2ల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ప్రశాంతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు చేసిన సూచనలకి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ప్రస్తుతం వరి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు విళ్ళ సత్యనారాయణ, వెంటపల్లి కుటుంబరావు, దున్నా వెంకన్న, నాగార్జున, చిన్ని కృష్ణ, దడాల రాంప్రసాద్, పాండురంగ, విష్ణు, డి సుబ్బారావు, గుత్తుల వెంకటరమణ, ధూళిపూడి బాబి, వ్యవసాయ సిబ్బంది ప్రియాంక, తేజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంచలేం : అంగన్వాడీలు వెల్లడి

విశాలాంధ్ర - తాళ్లపూడి : తమకున్న విధులతో పాటు పింఛన్ల పంపకం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇకపై తాము పింఛన్లను పంచలేం అని తమ అంగన్వాడీ కార్యకర్తలని అభాద్యతల నుండి తప్పించాలని కోరుతూ తాళ్లపూడి మండల అంగన్వాడీ కార్యకర్తలు తాళ్లపూడి ఎంపీడీఓ కు ఓ వినతి పత్రం అంధ చేశారు. అలాగే పింఛన్ల పంచాలన్న విషయం పై విధులకు హాజరవ్వాలని ఆదేశాలు ఏమి లేవని తమ కు జి.ఓ కూడా ఉందని వారు పేర్కొన్నారు. స్థానిక అధికారుల సత్ సంబంధాల వల్ల విధుల్లో పాలపంచుకున్నామని, ఇకపై పింఛన్లు పంచలేమని వారు పేర్కొన్నారు.

ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ జడ్పిటిసి, టిడిపి మండల అధ్యక్షుడు జ్యోతుల పెద్ద బాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలం లోని లింగంపర్తి గ్రామంలో స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ పేరిట వైద్య శిబిరాన్ని కూటమి నాయకులు ప్రారంభించారు. తొలుత సిహెచ్ఓ మాణిక్య కుమారి ఆధ్వర్యంలో వైద్యులు నాగేశ్వరరావు (ఎమ్మెస్), మెడి కల్ ఆఫీసర్ సిహెచ్ భవ్యశ్రీ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కూటమి నాయకులతో ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతుల మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని గడపాలని ఇందులో భాగంగా ఉచిత వైద్య శిబిరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. జనసేన నాయకులు లింగంపర్తి కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్ మాట్లాడుతూ ప్రతి మహిళ తమ ఆరోగ్య సమస్యలను బయటకు చెప్పుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ టిడి ఆర్ పద్మావతి, సూపర్వైజర్ కే సూర్య కుమారి ఆధ్వర్యంలో ఎనిమిదవ రాష్ట్ర పోషణ మాసం సందర్భంగా స్థూలకాయ నివారణ అం శాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు, హెల్త్ అసిస్టెంట్, ఎమ్ఎల్ హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యర్రమిల్లి విశ్వేశ్వరరావు పెట్రోల్ బంకులో జీఎస్టీని తగ్గించిన శుభ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు యర్రమిల్లి విశ్వేశ్వరరావు అధ్యక్షతన పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పూర్వపు అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, ది చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బోణం సత్యవరప్రసాద్ పాల్గొని పాలాభిషేకం చేశారు. యర్రమిల్లి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో జీఎస్టీ 2017 అమలులోకి వచ్చినప్పుడు నుండి ప్రభుత్వం దీన్ని సమయాను సారంగా మార్పి పేదలు, మధ్యస్థ తరగతి ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా చేస్తుందని 2025 సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చిన జీఎస్టీ 2.0 సంస్క రణలు దీనికి మరింత బలం చేకూరుస్తాయని విశ్వేశ్వరరావు తెలిపారు. చాంబర్ అధ్యక్షుడు బోణం సత్యవర ప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపులు పేదలకు చాలా ఉపయోగపడతాయని ఆర్థిక భారాలను తగ్గించడానికి ఈ నూతన జీఎస్టీ బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. యాళ్ల దొరబాబు మాట్లాడుతూ వైద్య రంగానికి సంబంధించి లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, హస్పిటల్స్, ఫార్మసీలు, మెడికల్ సప్లైలు యోగ స్పా, వస్త్రాలు, సబ్బులు, టూత్ పేస్టులు, ఇటువంటి నిత్యవసరాల పై జీఎస్టి తగ్గుదల పేదలకు చాలా ఉప యోగపడుతుందని దొరబాబు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పిసిఆర్ స్వామి, కే చిన్న, నాలి సూరిబాబు, పచ్చిగళ్ళ నర్సిబాబు, నంబూరి శ్రీనివాస్ గ్రంధి గుప్తా, ఎర్రమిల్లి సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నుండి పూర్వపు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం, పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు అడపా సత్యనారాయణ, బిజెపి జిల్లా పూర్వపు ఉపాధ్యక్షుడు దూరి రాజేష్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు చిట్టూరి రాజేశ్వరి, జిల్లా పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, కురసాల గోవింద్, పాల్గొన్నారు.

బాలుడుకు ఊపిరి అందించిన సానా ఫౌండేషన్

విశాలాంధ్ర - కాకినాడ : చిన్ననాటి నుంచే తీవ్రమైన ఆరోగ్య సమస్యతో మంచానికే పరిమితమైన 14 ఏళ్ల బాలుడు ప్రేమ్ ప్రాణాలను కాపాడేందుకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ముందుకు వచ్చారు. వైద్యుల సూచన మేరకు ప్రేమ్‌కు నిరంతర ఆక్సిజన్ అవసరం కావడంతో, సతీష్ బాబు తన సానా సతీష్ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల విలువగల ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించి, బాలుడికి ఊపిరి పోశారు. పెదపూడి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన సుజాతకు ఏకైక కుమారుడు ప్రేమ్, పుట్టిన ఆరు నెలల నుంచే చిన్న మెదడు సమస్యతో బాధపడుతున్నాడు. ఇప్పటివరకు కుటుంబం దాదాపు రూ.12 లక్షల వరకు వైద్యం కోసం ఖర్చు చేసినా, ప్రేమ్ పరిస్థితి మారలేదు. ఈ క్రమంలో, సుజాత తమ్ముడు రామకృష్ణ వివాహం చేసుకోకుండా తన సంపాదన అంతా మేనల్లుడి చికిత్సకు వెచ్చిస్తూ తోడ్పడుతున్నారు. ప్రభుత్వం అందించే వికలాంగుల పెన్షన్ సరిపోకపోవడంతో, వైద్య ఖర్చులు మోయలేని స్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో రామకృష్ణ, ప్రేమ్ పరిస్థితిని సానా సతీష్ బాబు నిర్వహించే ప్రజాదర్బార్లో వివరించగా, వెంటనే స్పందించిన ఎంపీ సతీష్ బాబు, ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ద్వారా అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు స్వయంగా ఈ ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ప్రేమ్ మేనమామ రామకృష్ణకు అందజేశారు. ఇటీవల ప్రేమ్‌కు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేయడంతో పాటు, ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, ఎంపీ కార్యాలయ సిబ్బంది చింతపల్లి అర్జున్ కలిసి బాలుడు ఇంటికి వెళ్లి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ వినియోగాన్ని స్వయంగా పరిశీలించారు. అలాగే ప్రేమ్ ఆరోగ్య పరిస్థితిని మేనమామ రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు.

శ్రీరంగపట్నం సరస్వతి విద్యానికేతన్‌లో దసరా సంబరాలు

విశాలాంధ్ర - కోరుకొండ : రాజనగరం నియోజవర్గం కోరుకొండ మండలం సరస్వతి విద్యానికేతన్ శ్రీరంగపట్నంలో దసరా సంబరాలు- 2025 సందర్భంగా కరస్పాండెంట్ పెనకటి శివాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో నవదుర్గల వ్యాసదారణలతో దసరా సంబంధించిన స్పీచ్, డ్రాయింగ్ కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలతో చెడుపై మంచి గెలిచిన రోజు దసరా సంబరాలు జరుపుకుంటారని గ్రామ ప్రజలకు శ్రేయోభిలాషులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. జి. రాజా, కె కుమారి, తేజస్విని, శివరామకృష్ణ, పోశయ్య, రమ్యకృష్ణ, హైమావతి,లావణ్య, సురేఖ, వరలక్ష్మి, తరుణ, నూకరత్నం, దయానా, సరిత, జగదీశ్వరి, రూప తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పదవ తరగతి మార్కులు లిస్ట్ పోయినది

ద్వారంపూడి యశోద కృష్ణవేణి S/o హరినాథ రెడ్డి అను నేను ఈనెల 12వ తేదీన ఉదయం 10:30 కు కొత్తపేట మా ఇంటి వద్ద నుండి పాత బస్టాండ్ సెంటర్ వద్దకు జిరాక్స్ నిమిత్తం నా ఒరిజినల్ టెన్త్ క్లాస్ మార్క్స్ లిస్ట్, ఇతర సర్టిఫికెట్లు బ్యాగులో పెట్టుకొని వెళ్లాను అయితే జిరాక్స్ సెంటర్‌కు వెళ్లేసరికి చూసుకోగా అవి కనపడలేదు మార్గ మధ్యలో ఎక్కడో పడి పోయినది దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సును సంప్రదించగలరు.

ద్వారంపూడి హరినాథ రెడ్డి
వాసవి టవర్స్, ఫ్లాట్ నెంబర్ 404, కొత్తపేట
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 9398018677

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL (DRT-1)
3rd Floor, Triveni Complex (Palce Heights) Abids, Hyderabad-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1991 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

R.C.No.43/2025 07-08-2025

Union Bank of India
Versus
M/s. CIRCUIT COMPUTER SERVICES

To:

(CD 1): M/s. Circuit Computer Services, Mr.K Venkat Reddy Satyanarayana Reddy, Rep. By Its Proprietor, Plot No. 45, Behind Huda, Maitrivanam, Gayatri Nagar Ameerpet, Hyderabad, Telangana-500038

(CD 2): Sri K. Venkat Reddy S/o Satyanarayana Reddy, Aged About 47yrs, Occ: Business, R/o Flat No.105, Sun Valley Apartmetns, Kondapur, Hyderabad- 500084

(CD 3): Mrs. K. Satyavathi (Died) W/o K. Satyanarayana Reddy, R/o D.No.10-1-74, Tallamudunurupadu Village, Tadepalligudem Municipality, West Godavari District.

(CD 4): Mr. Ch. Shivanga Prasad S/o Venkateshwarlu, Aged 59yrs, Occ: Technician, R/o Flat No.501, SVSVJ Mansion, MIG 401-404, Kukatpally, Hyderabad

(CD 7): Smt. Krishnaveni W/ Venkata Krishna Reddy, Aged About 49yrs, R/o D.No.2-225, Ubalanka Village, Ravulapalem Mandal, East Godavari Dist., A.P.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD (DRT-1) in OA/81/2022 an amount of **Rs.33,31,803/- (Thirty Three Lakhs Thirty One Thousand Eight Hundred Three Only)** along with pendentelite and future interest @ 14% Simple Interest Yearly w.e.f. **23/03/2022** till realization and costs of **Rs.66,000/- (Rupees Sixty Six Thousands Only)** has become due against you (jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **17.09.2025 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also beliable to pay:

(e) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(f) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **07-08-2025**

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-1)

సీపీఐ జాతీయ మహాసభల దృశ్యమాలిక

చండీఘర్‌లో జరుగుతున్న సీపీఐ 25వ జాతీయ మహాసభల్లో అమర వీరుల స్మారక స్థూపం వద్ద సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజాతో పశ్చిమగోదావరి జిల్లా సీపీఐ కార్యదర్శి కోనాల భీమారావు, ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్, కృష్ణాజిల్లా సీపీఐ కార్యదర్శి నార్ల వెంక టేశ్వరరావు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సీపీఐ కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.
విశాలాంధ్ర - భీమవరం :

లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు పోరాటం

ఏఐటీయూసీ నేతల పిలుపు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : కార్మిక హక్కులను హరిస్తున్న నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ స్పష్టం చేశారు. ఏఐటీయూసీ తాడేపల్లిగూడెం ఏరియా కమిటీ విస్తృత సమావేశం సిపాయిపేట భవన నిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. వీర్రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ కార్మికవర్గాల సమస్యలన్నీ పేరుకుపోతున్నాయన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు సరిగా చెల్లించడం లేదని, భవననిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో క్లెయిములు ఇంకా చెల్లించలేదని అన్నారు. సంఘటిత పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ఉద్యోగ కార్మిక సమస్యల పరిష్కారం కోసం పట్టు విడుపులు లేని పోరాటాలను కొనసాగించాలని కోరారు. కార్మికోద్యమం వివిధ రంగాల కార్మికులను ఐక్య పరచాలని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు అక్టోబర్ 17,18, తేదీల్లో తాడేపల్లిగూడెంలో జరుగుతాయని, ఏఐటియుసి జాతీయ, రాష్ట్ర నాయకులు, రాష్ట్రం నలుమూలల నుండి 150 మంది కార్మిక సంఘాల నాయకులు సమావేశాలకు హాజరు అవుతారని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన భవిష్యత్ కార్యక్రమాలను ఈ కౌన్సిల్ సమావేశాలు రూపొందిస్తాయని అన్నారు. బ్యాంకు ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ పబ్లిక్ సెక్టార్ బ్యాంకింగ్ పరిరక్షణకు పోరాడటమే కాకుండా బ్యాంకు ఉద్యోగుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం అండదండలుగా నిలుస్తున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి తోట సూర్యనారాయణ, ఏఐటీయూసీ ఏరియా కమిటీ కార్యదర్శి మండలపర్తి హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, నాయకులు మెండెం జేమ్స్, ఏరియా కార్యదర్శి అత్తిలి బాబీ, కోశాధికారి కోడె సాయిబాలాజీ, అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సత్తిశెట్టి అప్పలరాజు, ఉపాధ్యక్షులు కర్రి వీర వెంకట సత్యనారాయణ, వివిధ గోడౌన్ల జట్టు కార్మికసంఘాల నాయకులు మాదాసు సత్యనారాయణ, పిట్టా సాగర్ బాబు, తాడేపల్లి వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటమరాజు, హార్టికల్చర్ యూనివర్సిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కే.నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

సచివాలయ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర - కొవ్వూరు : గ్రామ వార్డు సచివాలయ ఉద్యో గుల జేఏసీ రాష్ట్ర కమిటీ యొక్క పిలుపుమేరకు కొవ్వూరు మండ లంలో పనిచేస్తున్న గ్రామ సచి వాలయ ఉద్యోగులు నిరసన కార్యక్రమాల్లో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు తో నిరసన కార్యక్రమం మంగళవారం భోజన విరామ సమయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగస్తుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభు త్వం వెంటనే సీనియార్టీ లిస్టు విడుదల చేసి ప్రమోషన్లు ఇవ్వాలని అలాగే అరియర్స్ కల్పించాలని ప్రొఫెషన్ పిరియడ్ లో కన్సల్ట్ డెటెడ్ పే కింది పనిచేసినందుకు గాను రెండు సంవత్సరాల తొమ్మిది నెలలకు కూడా నేషనల్ ఇంక్రిమెంట్స్ కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యో గులకు రావాల్సిన ఆర్థికపరమైన అంశాలు అన్నీ కూడా వెంటనే చెల్లించాలని కోరారు. సచివాలయ ఉద్యోగులకు డోర్ టు డోర్ సేవలన్నీ కూడా పూర్తిగా తొలగించి ప్రభుత్వ విధులను పూర్తిస్థాయిలో ఒక నిర్దిష్ట జాబ్ చార్ట్ ప్రకారం నిర్వహించేలా చూడాలని ప్రభుత్వం జాయినింగ్ తేదీ ఆధా రంగా ఐదు సంవత్సరాల పూర్తి అయిన వెంటనే బదిలీలు చేపట్టడం జరిగిం దని, అలాగే జాయినింగ్ తేదీ ఆధారంగా ఆరు సంవత్సరాల పూర్తి అయిన ప్రతి ఉద్యోగికి కూడా ఏఏఎస్ ఇంక్రిమెంట్స్ కల్పించాలని అలాగే ఆరు సంవత్సరాల పూర్తయిన ప్రతి ఉద్యోగికి కూడా ప్రమోషన్లు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డు తో నిరసన కార్యక్రమాలు పాల్గొని తమ డిమాండ్లను స్లోగన్స్ ఇచ్చారు.

నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు

విశాలాంధ్ర - తాళ్లపూడి : గతంలో వాలేంటర్లు ఇంటింటికి వెళ్లి నిర్వహించే సర్వే ఇతర విధులను ప్రభు త్వం సచివాలయ ఉద్యో గులపై రుద్దటంతో సచివాలయ విధులకు అదనపు భారంగా ఉందని, దానిని వ్యతిరేకిస్తూ, దశల వారి నిరసన తెలపటంలో భాగంగా మంగళవారం తాళ్లపూడి మండలంలోని సచివాలయ ఉద్యో గులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ నిరసన అక్టోబర్ 5 వరకు నిరసన కార్యక్రమాలు జరుగుతాయని మండల సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి.ప్రసాద్ పేర్కొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనివ్వాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి, అవసరత మేరకు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ మీటింగ్‌ను సంబంధిత కమిటీ సభ్యులతో కలిపి నిర్వహించి స్వచ్ఛ భారత్ మిషన్ పనులు, స్వచ్ఛతాహి సేవ -2025 కార్యక్రమాలు, జల జీవన్ మిషన్ పనులు, విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సభ్యుల చొరవ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023 - 2024, 2025 - 2026 సంవత్సరాల్లో 1,550 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా, 915 పూర్తి చేశారని, 103 నిర్మాణాల్లో ఉన్నాయని, ఇంకా 532 ఇంకా ప్రారంభించాల్సి ఉందన్నారు. అలాగే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణంలో భాగంగా 2022 మరియు 2025 - 2026 సంవత్సరాల్లో గ్రామపంచాయతీలు, సంస్థలలో నిర్మాణాలకు 204 మంజూరు చేయగా 130 నిర్మాణాలు పూర్తి చేశారని, 37 నిర్మాణ దశలో ఉన్నాయని, ఇంకా 37 ప్రారంభించాల్సి ఉందన్నారు. జిల్లాలోని పిహెచ్సిలు, పశుసంవర్ధక శాఖ కార్యాలయాలు, మండల సమైక్యలు, తదితర విభాగాలకు మరుగుదొడ్ల అవసరం చాలా ఉందని, సంబంధిత కార్యాలయాల నుండి ప్రతిపాదనలు తీసుకొని వెంటనే మరుగుదొడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి స్వచ్ఛత పరీక్షలను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని, వాస్తవ నివేదికను మాత్రమే ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ఏ గ్రామంలో చేసిన స్వచ్ఛమైన నీరు అందడం లేదంటున్నారని, నీటి పరీక్షలు పారదర్శకంగా చేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. నీటి పరీక్షలకు గ్రామాల్లోని డి.ఆర్.డి.ఏ మహిళ సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని, వారిని నీటి పరీక్షలకు వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారి కె.శ్రీనివాసరావు, డిఈఓ టి.శ్రీనివాస్, డిపిఓ రామ్ నాథ్ రెడ్డి, డి ఎం ఎన్ హెచ్ ఓ జి.గీతా బాయి, డిఆర్డిఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా అటవీ శాఖ అధికారి ఆశ కిరణ్, గ్రౌండ్ వాటర్ ఏడి గంగాధర్, డి ఎల్ డి ఓ వై.దోసిరెడ్డి పాల్గొన్నారు.

ఈ పాపం ఎవరిది...?

నిత్యకృత్యమైన ట్రాఫిక్ ఇబ్బంది

విశాలాంధ్ర - తాళ్లపూడి : పోలవరం నుండి వయ తాళ్లపూడి మీదుగా కొవ్వూరుకు ఏటీగట్టు రహదారిలో ప్రయాణం ట్రాఫిక్ లో ఇరుక్కుపోయే పరిస్థితి ని ఎదుర్కోవడం దారి లో పయనించే ప్రజలకు నిత్య కృత్యంగా మారింది. ఈ దారిలో ఇసుక స్టాక్ పాయింట్లు ఉండటమే ప్రధాన కారణం. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అన్ని సమయాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. పోలవరం, తాళ్లపూడి మండలాల్లో ప్రజలు వ్యాపార వ్యవహారాలకు, ట్రైన్, విమాన ప్రయాణాలకు, ఉత్తమ వైద్య సేవలు అందించే ఆసుపత్రులకు, ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా కేంద్రం లో ప్రధాన కార్యాలయాలకు వెళ్లి వచ్చే వారికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గట్టు సమీపంలోనే స్టాక్ పాయింట్లు గురించి అప్పట్లోనే ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం ఇసుక కు వచ్చే వందల లారీలు రోడా మార్జిన్‌లో నిలపటం, లోడైన బండ్లు బయటికి వెళ్లే సమయంలోను రహదారిలో నడిచే వాహనాలకు అడ్డుగా ఉంటాయి. వీటి ని క్రమ బద్ధీకరించేందుకు ఇక్కడ స్టాక్ పాయింట్ ప్రతినిధులుండరు. పోలీస్ పర్య వేక్షణ ఉండదు. ట్రాఫిక్ లో చిక్కుకుని ఇబ్బందులు పట్టించుకునే వారే వుండరు. ఈ ప్రాంత ట్రాఫిక్ భాదితులు ఎదుర్కొనే కష్టాల పై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

వాకింగ్ ట్రాక్ అస్తవ్యస్తం

స్పందించిన మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర - కొవ్వూరు : ఈనెల 22న విశాలాంధ్రలో ప్రచురితమైన వాకింగ్ ట్రాక్ అస్తవ్యస్తం కథనానికి కొవ్వూరు మున్సిపల్ అధికారులు స్పందించారు. గోదావరి ఒడ్డున ట్యాంక్ బండపై పిల్లలు ఆడుకునేందుకు వివిధ బొమ్మలు ఆట వస్తువులు, ఎక్సైజ్ పరికరాలు ఈ బండపై వాకింగ్ చేసేందుకు వీలుగా గతంలో ఏర్పాటు చేశారు. కానీ ఈ బండపై పెద్దఎత్తున పిచ్చి మొక్కలు పెరగడంతో ఎవరూ అటు వైపు వెళ్లటం లేదు. విశాలాంధ్రలో ప్రసా రమైన కథనానికి స్పందించిన అధికారులు మున్సిపల్ సిబ్బంది చే మంగళవారం శుభ్రం చేయడం పట్ల కొవ్వూరు పట్టణ ప్రజలు వాకర్స్ విశాలాంధ్రకు, మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.